25న రవీంద్రభారతీలో మహనీయుల జాతర


జాతర కరపత్రాన్ని ఆవిష్కరిస్తున్న ప్రొఫెసర్ ప్రభంజన్‌యాదవ్ తదితరులు

సుందరయ్య విజ్ఞాన కేంద్రం: బీపీ మండల్ జయంతిని పురస్కరించుకుని ఈ నెల 25న రవీంద్రభారతీలో మహనీయుల జాతర నిర్వహించనున్నట్లు సామాజిక న్యాయ జేఏసీ చైర్మన్ ప్రొఫెసర్ ప్రభంజన్‌యాదవ్ అన్నారు. బాగ్‌లింగంపల్లిలోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో బుధవారం ప్రజా సాంస్కృతిక కేంద్రం అధ్యక్షుడు జి.రాములుతో కలిసి జాతర కరపత్రాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ హైదరాబాద్‌లోని రవీంద్ర భారతీలో ఉదయం 10 నుంచి సాయంత్రం 5 గంటల వరకు కార్యక్రమం జరుగుతుందన్నారు. ముఖ్య అతిథులుగా బీపీ మండల్ మనవడు ప్రొఫెసర్ సూరజ్ మండల్, తెలంగాణ ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, మంత్రులు, ప్రజాప్రతినిధులు, తాజా, మాజీ ఎమ్మెల్యేలు, ఎంపీలు, ఉద్యమకారులు, కవులు, కళాకారులు, రచయితలు, మేధావులు పెద్ద సంఖ్యలో పాల్గొననున్నట్లు తెలిపారు. మహనీయుల జాతరను జిల్లా, నియోజకవర్గ, మండలాలు, పల్లెలకు విస్తరించాలని భూపతి వెంకటేశ్వర్లు అన్నారు. మలి దశ తెలంగాణ ఉద్యమం, హక్కుల కోసం పోరాడిన మహనుభావుల చరిత్ర తెలియజేసేందుకే మహనీయుల జాతర నిర్వహిస్తున్నామని పేర్కొన్నారు.

సమరయోధుల స్మరణకే విగ్రహాల శుద్ధి

బీజేపీ ఓబీసీ మోర్చా జాతీయ అధ్యక్షుడు, ఎంపీ లక్ష్మణ్


అరుంధతినగర్‌లో మాట్లాడుతున్న ఎంపీ డాక్టర్ కె.లక్ష్మణ్, నాయకులు

చిక్కడపల్లి: స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని ప్రధాని నరేంద్ర మోడీ పిలుపుమేరకు 'హర్ ఘర్ తిరంగా' కార్యక్రమంలో భాగంగా స్వాతంత్ర్య సమరయోధులను స్మరిస్తూ వారి విగ్రహాలను శుద్ధి చేశామని బీజేపీ ఓబీసీ మోర్చా జాతీయ అధ్యక్షుడు, ఎంపీ డాక్టర్ కె.లక్ష్మణ్ అన్నారు. గాంధీనగర్ డివిజన్ అరుంధతినగర్ బస్తీలో ఓబీసీ మోర్చా జాతీయ జాతీయ కార్యవర్గ సభ్యుడు పూసరాజు ఆధ్వర్యంలో అంబేద్కర్, మహాత్మారావు పూలే, జగ్జీవన్ రామ్ విగ్రహాలను బుధవారం శుద్ధిచేసి పూలమాలలు వేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ ప్రజలకు సమాన హక్కులు కల్పించి అందరికి రాజ్యాంగ ఫలాలను అందించారన్నారు. బడుగు, బహీన వర్గాల ప్రజలు, దళితులు చదువు ద్వారానే అన్ని సాధించుకోవచ్చని తన సతీమణి సావిత్రీ బాయిపూలే తొలి భారత ఉపాధ్యాయురాలుగా ఎంతోమందికి చదువు నేర్పించారని కొనియాడారు. అదే విధంగా దళిత వర్గాల ఆశాకిరణం బాబుజగ్జీవన్‌రామ్ అని అన్నారు. కార్యక్రమంలో ముషీరాబాద్ నియోజవర్గ కన్వీనర్ రమేశ్‌రామ్, ముషీరాబాద్ అసెంబ్లీ కన్వీనర్ మెతుకు ఉమేశ్, సికింద్రాబాద్ పార్లమెంట్ బీజేపీ జాయింట్ కన్వీనర్ ఏ.వినయ్‌కుమార్, సాలేంద్రి శ్రీనివాస్‌యాదవ్, డివిజన్ అధ్యక్షుడు రత్న సాయిచంద్, కార్పొరేటర్ రవిచారి, పీఎస్.చారి, నర్సింగ్‌ప్రసాద్, శ్రీకాంత్, వీఏ స్టీరాజు, గంటా శ్రీనివాస్, ఎంపీ మోహన్, లక్ష్మణ్, కనేకేష్, బాబుగౌడ్, మెట్టు వాసు, జీడీ రాజు, బి.యాదగిరి, నవీన్‌కుమార్, సురేశ్, ఎస్.లక్ష్మణ్‌యాదవ్, సురేశ్ ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు.

గరిమెళ్ల సత్యనారాయణ గొప్ప దేశ భక్తుడు


నివాళులర్పిస్తున్న దామోదర్, జనార్ధనమూర్తి

చిక్కడపల్లి: గరిమెళ్ల సత్యనారాయణ గొప్ప దేశ భక్తుడని రాష్ట్ర పోలీస్ హౌసింగ్ కార్పొరేషన్ హౌసింగ్ మాజీ చైర్మన్ కోలేటి దామోదర్ అన్నారు. గుండవరపు హనుమంతరావు హాల్‌లో బుధవారం నిర్వహించిన సంస్మరణ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా సత్యనారాయణ చిత్ర పటం వద్ద నివాళులర్పించారు. అనంతరం మాట్లాడుతూ దేశభక్తి కవితలు రాసి జైలు శిక్షను అనుభవించారన్నారు. తన రచనలతో బ్రిటిష్ పాలనను దిక్కిరంచారన్నారు. గానసభ అధ్యక్షుడు కళా జనార్ధనమూర్తి అధ్యక్షత వహించిన కార్యక్రమంలో ప్రముఖులు పెద్దూరి వెంకటదాసు, పాత్తూరి సుబ్బారావు, ఎంవీ రమణకుమారి పాల్గొన్నారు.

'ఎస్సీ వర్గీకరణపై రివ్యూ పిటిషన్'


దీక్షలో పాల్గొన్న మాల న్యాయవాదులు, నేతలు

కవాడిగూడ: ఎస్సీ వర్గీకరణపై సుప్రీం కోర్టు ఇచ్చిన తీర్పు దేశవ్యాప్తంగా ఉన్న ఎస్సీల ఐక్యతను దెబ్బతీస్తుందని దీనిపై రివ్యూ పిటిషన్ వేస్తామని పలువురు మాల సంఘాల నేతలు అన్నారు. ఇందిరాపార్కు ధర్నా చౌక్‌లో మాల అడ్వకేట్స్ ఆధ్వర్యంలో ఎస్సీ వర్గీకరణను నిరసిస్తూ మాల సింహాగర్జన పేరుతో బుధవారం నిరహార దీక్ష చేపట్టారు. తెలంగాణ మాల న్యాయవాదులు, షెడ్యూల్డ్ కులాల హక్కుల పరిరక్షణ సమితి బేర బాలకిషన్, మాల మహానాడు జాతీయ అధ్యక్షుడు చెన్నయ్య, తెలంగాణ మాల వారియర్స్ వ్యవస్థాపక అధ్యక్షుడు జంగ శ్రీనివాస్, నాయకులు సీహెచ్ రామచందర్, వినోద్ తదితరులు హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వర్గీకరణ పేరుతో దళితుల మధ్య చిచ్చుపెట్టాయన్నారు. కార్యక్రమంలో మాల న్యాయవాదులు తాళ్లపల్లి రవి, అశోక్‌కుమార్, నేతలు చంద్రశేఖర్, వెంకటస్వామి, నవీన్ పాల్గొన్నారు.

దరఖాస్తుల ఆహ్వానం

కాచిగూడ: కేంద్ర ప్రభుత్వ ఆమోదిత నేషనల్ స్కిల్ అకాడమీ ఆధ్వర్యంలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను పురస్కరించుకొని వివిధ కంప్యూటర్ సాఫ్ట్‌వేర్ కోర్సుల్లో ఆన్‌లైన్ శిక్షణకు దరఖాస్తులు స్వీకరిస్తున్న కోఆర్డినేటర్ సాయి శ్రీమాన్ రెడ్డి ఓ ప్రకటనలో తెలిపారు. ఫీజులో 80 శాతం రాయితీతో పాటు ఒక్క కోర్సులో చేరిన అభ్యర్థులకు మూడు కోర్సులు నేర్చుకునే అవకాశాన్ని కల్పిస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. ఆసక్తి గల అభ్యర్థులు ఆన్‌లైన్‌లో ఆగస్టు 20 తేదీ లోగా దరఖాస్తులు చేసుకోవాలని సూచించారు. మరిన్ని వివరాలకు ఫోన్ నంబర్ 9505800050 లో సంప్రదించాలని సూచించారు.

కళాకారులను ప్రభుత్వం ఆదుకోవాలి

చిక్కడపల్లి: ఆర్థిక ఇబ్బందులు పడుతున్న కళాకారులను ప్రభుత్వం ఆదుకోవాలని తెలంగాణ కల్చరల్ వెల్ఫర్ సొసైటీ (టీసీడబ్ల్యూఎస్) నిర్వాహకురాలు, నవరస గాయని ఆమని బుధవారం ఒక ప్రకటనలో కోరారు. ప్రముఖ గాయని సాయి పావని భర్త ఎర్రోళ్ల సురేశ్ కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్నారు. మెరుగైన వైద్యం అందించేందుకు సొసైటీ తరపున గానసభలో సంగీత కార్యక్రమాన్ని నిర్వహించామని పేర్కొన్నారు. పలు సాంస్కృతిక సంస్థల ప్రతినిధులతో పాటు రాష్ట్ర పోలీస్ హౌసింగ్ కార్పొరేషన్ మాజీ చైర్మన్ కోలేటి దామోదర్, సామాజిక కార్యకర్త గణేశ్ పటేల్ విరాళాలు ప్రకటించగా, కళా జనార్ధనమూర్తి ఉచితంగా హాల్‌ను అందజేశారన్నారు. సేకరించిన విరాళాలను రూ.1.40 వేలను బుధవారం సాయిపావనికి అందించామని, అలాగే కిడ్నీ సంబంధిత వ్యాధితో బాధపడుతున్న కళాకారుడు వెంకటేశ్‌కు రూ.20 వేలు అందించామని తెలిపారు.

నాయకత్వ లక్షణాలను అలవర్చుకోవాలి


కార్యక్రమంలో పాల్గొన్న సీఐడీ ఇన్‌స్పెక్టర్ మురళికృష్ణ

అంబర్‌పేట: విద్యార్థులు నాయకత్వ లక్షణాలను పెంపొందించుకోవాలని సీఐడీ ఇన్‌స్పెక్టర్ మురళికృష్ణ సూచించారు. బుధవారం డీడీ కాలనీలోని నారాయణ పాఠశాలలో నిర్వహించిన ఇన్వేస్టిచర్ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. విద్యార్థి దశలోనే అన్ని రంగాల్లో రాణించేలా ఆసక్తి పెంచుకోవాలన్నారు. ఆత్మస్థైర్యంతో ముందుకెళ్తే లక్ష్యాని సులువుగా చేరుకోవచ్చాన్నారు. ఈ కార్యక్రమంలో జీఎం గోపాల్‌రెడ్డి, ఏజీఎం బాలపరమేశ్వరరావు, ప్రిన్సిపాల్ సరిత, ఏవో మల్లికార్జున రెడ్డి పాల్గొన్నారు.

చిన్నారులకు వ్యాక్సినేషన్ కీలకం


వ్యాక్సినేషన్ కార్యక్రమంలో పాల్గొన్న విజయకుమార్‌గౌడ్

అంబర్‌పేట: వ్యాధి నిరోధక శక్తి పెంపొంచేందుకు, దీర్ఘకాలిక వ్యాధుల బారిన పడకుండా కాపాడే వ్యాక్సిన్లను బాల్య దశలోనే తీసుకొవాలని అంబర్‌పేట డివిజన్ కార్పొరేటర్ విజయకుమార్‌గౌడ్ తెలిపారు. బుధవారం అంబర్‌పేట లకోతియా ప్రభుత్వ పాఠశాలలో బ్రెయిన్ ట్యూమర్ వ్యాధిని నివారించే జేఈ వ్యాక్సిన్ విద్యార్థులకు వేశారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ.. వ్యాక్సినేషన్ విద్యార్థులకు కీలకమని అన్నారు. ఈ కార్యక్రమంలో వైద్యురాలు ప్రమీల, ఆశ వర్కర్లు, బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

వాల్మీకినగర్‌లో ఉచిత వైద్యశిబిరం



కాచిగూడ: సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని కాచిగూడ కార్పొరేటర్ కన్నె ఉమారమేష్ యాదవ్ అన్నారు. బుధవారం పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో కాచిగూడ, వాల్మీకినగర్‌లో ఏర్పాటు చేసిన వైద్య శిబిరాన్ని ఆమె ప్రారంభించి మాట్లాడారు. ఉచిత వైద్య శిబిరాలను స్థానికులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ శిబిరంలో సాయిబాబా, మనోజ్ రెడ్డి, దర్మారెడ్డి, సునిల్ రెడ్డి, వాసు, ఇందిర, ఆశా వర్కర్లు పి.లావణ్య, టి.సబిత, ఎం.అనురాధ, బీజేపీ నేతలు ఆర్.సంతోష్ కుమార్, మల్లికార్జున్, నాగరాజు పాల్గొన్నారు.

ఆకట్టుకున్న ఫ్యాన్సీ డ్రెస్ పోటీలు



కాచిగూడ: స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల సందర్భంగా నారాయణగూడలోని స్కూల్‌లో బుధవారం చిన్నారులకు ఫ్యాన్సీ డ్రెస్ పోటీలు నిర్వహించారు. స్వాతంత్ర్య సమరయోధులు, దేశ సైనికుల వేషధారణలో చిన్నారులు ఆకట్టుకున్నారు. పిల్లల్లో చిన్న తనం నుంచే దేశభక్తి, పెద్దల పట్ల గౌరవాన్ని పెంపొందించేందుకు ఇలాంటి కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు ఏజీఎం బాలపరమేశ్వర్ అన్నారు.ఈ కార్యక్రమంలో కోఆర్డినేటర్ నూర్జాహన్, ప్రిన్సిపల్ హర్నిత్ కౌర్, ప్రవీణ, రవీందర్ పాల్గొన్నారు.

డ్రైనేజీ మ్యాన్ హోల్స్ శుభ్రం



ముషీరాబాద్: ముషీరాబాద్ డివిజన్‌లోని మోహన్ నగర్‌లో వారం రోజులుగా పొంగుతున్న డ్రైనేజీ మ్యాన్‌హోల్స్‌ను జలమండలి సిబ్బంది ఏయిర్‌టెక్ యంత్రంతో బుధవారం శుభ్రం చేశారు. బీఆర్ఎస్ నాయకులు పూస గోరఖ్‌నాథ్, శ్రీనివాసులు పనులను పరిశీలించి మాట్లాడారు. ఇక్కడి సమస్యలను ఎమ్మెల్యే ముఠా గోపాల్ దృష్టికి తీసుకెళ్లగా ఆయన స్పందించి పరిష్కరించాలని అధికారులను ఆదేశించారన్నారు. కార్యక్రమంలో డ్రైనేజీ వర్క్ ఇన్‌స్పెక్టర్ గౌస్, వెంకటేశ్ తదితరులు పాల్గొన్నారు.

ఇంటింటా జాతీయ జెండాల పంపిణీ

సుందరయ్య విజ్ఞాన కేంద్రం: బాగ్‌లింగంపల్లి, చిక్కడపల్లి, పాలమూరు బస్తీ తదితర ప్రాంతాల్లో పీఎం నరేంద్రమోడీ పిలుపు మేరకు బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు పార్థసారథి బుధవారం ఇంటింటా జాతీయ జెండాలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో సీనియర్ నాయకులు జైపాల్‌రెడ్డి, జ్యోతి, సూర్యచందర్, నర్సింహరాజు, జగదీష్, భాగ్య, కేబాబు తదితరులు పాల్గొన్నారు.


జెండాలు పంపిణీ చేస్తున్న నాయకులు

ఫీవర్‌లో 'జూడా'ల నిరసన

నల్లకుంట: కోల్‌కతాలో వైద్యురాలిపై అత్యాచారం చేసి హత్య చేసిన ఘటనను నిరసిస్తూ ప్రభుత్వ బోధన వైద్యుల సంఘం(టీటీజీడీఏ) పిలుపు మేరకు బుధవారం నల్లకుంట ఫీవర్ ఆసుపత్రిలో 23 మంది జూనియర్ డాక్టర్లు ఓపీ విధులను బహిష్కరించారు. అందుబాటులో ముగ్గురు వైద్యులు ఉండటంతోనే వైద్య సేవలు పూర్తిస్థాయిలో అందక నానా ఇబ్బందులు పడ్డారు.

9 నిమిషాలు.. 78 రకాల ధ్వనులు


సర్టిఫికెట్ అందుకుంటున్న శ్రీనివాస్

కాచిగూడ: జీవీఆర్ కరాటే అకాడమీకి చెందిన ఎం.శ్రీనివాస్ (మిమిక్రీ శ్రీను) 9 నిమిషాల 35 సెకండ్లలో తన కంఠంతో మిమిక్రీ ద్వారా 78 రకాల ధ్వనులను పూర్తిచేసి వండర్ బుక్ ఆఫ్ రికార్డ్స్‌లో చోటు దక్కించుకున్నాడు. స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా బుధవారం కాచిగూడ లోని జీవీఆర్ కరాటే అకాడమీలో వండర్ బుక్ ఆఫ్ రికార్డ్స్ ప్రతినిధుల సమక్షంలో జరిగిన ప్రదర్శనలో ఈ రికార్డు సాధించాడు. వండర్ బుక్ ఆఫ్ రికార్డ్స్ ఇండియా చీఫ్ కోఆర్డినేటర్ బింగి నరేందర్ గౌడ్ శ్రీనివాస్‌కు రికార్డ్స్ మెమోంటో, సర్టిఫికెట్‌ను అందజేశారు. ఈ కార్యక్రమంలో అకాడమీ డైరెక్టర్ డాక్టర్ జీఎస్ గోపాల్ రెడ్డి, కార్పొరేటర్ మహాలక్ష్మీ, అమృతరెడ్డి, జగదీష్ చంద్ర, పాల్గొన్నారు.

దేశ విభజనతో అన్యాయం

కాచిగూడ: 1947 ఆగస్టు 14న అన్యాయంగా దేశాన్ని విభజించారని బీజేపీ ఓబీసీ మోర్చా జాతీయ అధ్యక్షుడు లక్ష్మణ్ అన్నారు. బుధవారం బర్కత్‌పురలోని బీజేపీ నగర కార్యాలయంలో పార్టీ హైదరాబాద్ సెంట్రల్ జిల్లా అధ్యక్షుడు డాక్టర్ ఎస్.గౌతంరావు అధ్యక్షతన జరిగిన సమావేశంలో లక్ష్మణ్ పాల్గొని మాట్లాడారు. దేశాన్ని విభజించడంతో అనేక మంది నిరాశ్రయులయ్యారన్నారు. బ్రిటిష్ కాలంలో దేశం అన్ని రంగాలలో అణిచివేతకు గురైందన్నారు. కృష్ణయాదవ్, ప్రేమ్‌సింగ్ రాథోడ్, ఆనంద్ గౌడ్, కృష్ణగౌడ్, నందకిషోర్ యాదవ్, సూర్యప్రకాష్ సింగ్, కన్నె రమేష్ యాదవ్, వనం రమేష్, కేశబోయిన శ్రీధర్ పాల్గొన్నారు.


మాట్లాడుతున్న లక్ష్మణ్

గిరిజనులకు ఇచ్చిన హామీలు అమలు చేయాలి


సమావేశంలో మాట్లాడుతున్న ఆర్.శ్రీరామ్‌నాయక్

సుందరయ్య విజ్ఞాన కేంద్రం: రాష్ట్రంలో గిరిజన శాఖకు ప్రత్యేక మంత్రిత్వంతో పాటు గిరిజనులకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని లేకుంటే ప్రత్యేక్ష పోరాటాలకు దిగుతామని ఆ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆర్. శ్రీరామ్‌నాయక్ హెచ్చరించారు. సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో గిరిజన సంఘం ఆధ్వర్యంలో బుధవారం రౌండ్ టేబుల్ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి నెలలు కావస్తున్నా.. గిరిజన సంక్షేమ మంత్రిని నియమించకపోవడం వివక్ష చూపడమేనన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన 100 రోజుల్లోనే హామీలు అమలు చేస్తామని ప్రకటించి నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని మండిపడ్డారు. చేవెళ్ల ఎస్సీ, ఎస్టీ డిక్లరేషన్ మ్యానిఫెస్టోలో 16 వాగ్దానాలను ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే సమక్షంలో ప్రకటించారన్నారు. గిరిజన సంఘం అధ్యక్షుడు ఎం.ధర్మానాయక్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో లంబాడా హక్కుల పోరాట సమితి అధ్యక్షుడు రాంబాబునాయక్, వివిధ సంఘాల నాయకులు రూప్‌సింగ్, రాజేశ్‌నాయక్, భీమ్‌నాయక్, కురాకుల శ్రీనివాస్, ప్రొఫెసర్ బాలునాయక్, వినోద్‌నాయక్ తదితరులు పాల్గొని ప్రసంగించారు.

దళితుల సంక్షేమానికి కృషి



శ్రీధర్‌ను సన్మానిస్తున్న విఠల్‌రావు

కవాడిగూడ: దళితుల అభివృద్ధి, సంక్షేమానికి కేంద్ర ప్రభుత్వం కట్టుబడి ఉందని బీజేపీ ఎస్సీ మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు కొండేటి శ్రీధర్ అన్నారు. కవాడిగూడ డివిజన్ దోమలగూడలోని ఎస్సీ మోర్చా రాష్ట్ర కార్యాలయ ఇన్‌చార్జి మీసాల విఠల్‌రావు నివాసంలో 'చాయ్‌పే చర్చా' కార్యక్రమాన్ని బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీధర్‌ను విఠల్‌రావు శాలువా కప్పి సన్మానించారు. అనంతరం శ్రీధర్ మాట్లాడుతూ.. ప్రధాని మోడీ ఎస్సీ వర్గీకరణ అంశంపై సాహసోపేత నిర్ణయం తీసుకున్నారని కొనియాడారు. కార్యక్రమంలో బీజేపీ మహంకాళి జిల్లా ఎస్సీ మోర్చా అధ్యక్షుడు ఎస్ రాజు, ఉపాధ్యక్షుడు కృష్ణ, రాష్ట్ర నాయకులు వెంకటేశ్, ముషీరాబాద్ నియోజకవర్గ ఎస్సీ మోర్చా కన్వీనర్ పరశురాం, బూత్ ఇన్‌చార్జి జగదీశ్, బాబు, దయా, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

సెల్లార్ తవ్వుతుండగా కూలిన గోడ

ముషీరాబాద్: భోలక్‌పూర్ డివిజన్ ఇందిరానగర్‌లో గోడకూలింది. మంగళవారం రాత్రి ఇందిరానగర్‌లో నూతనంగా నిర్మిస్తున్న మసీదు పనుల్లో భాగంగా ఎక్స్‌కవేటర్‌తో సెల్లార్ మట్టి తీస్తుండగా పక్కనున్న గోడ కూలి అక్కడ పని చేస్తున్న ఒడిషాకు చెందిన అలోక్, మింటుపై పడడంతో గాయపడ్డారు. క్షతగాత్రులను గాంధీ ఆసుపత్రికి తరలించగా మింటుకు వైద్యం అందించి ఇంటికి పంపించారు. అలోక్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు.

రైళ్లలో సెల్‌ఫోన్ల చోరీలకు పాల్పడుతున్న ఇద్దరి రిమాండ్


వివరాలు వెల్లడిస్తున్న రైల్వే డీఎస్పీ జావేద్

కాచిగూడ: రైళ్లలో సెల్‌ఫోన్ల చోరీలకు పాల్పడుతున్న ఇద్దరిని అరెస్టు చేశారు. బుధవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో హైదరాబాద్ రైల్వే డీఎస్పీ ఎస్.ఎన్.జావేద్, కాచిగూడ రైల్వే సీఐ ఆర్.ఎల్లప్పతో కలిసి వివరాలు వెల్లడించారు. కర్నూల్ జిల్లా ఎమ్మిగనూర్‌కు చెందిన మాచెర్ల తిమ్మప్ప (33), ఎన్టీఆర్ జిల్లా మైలవరం బీసీ కాలనీకి చెందిన దుప్పలపూడి సాయిరాఘవ్ (34) ఇద్దరు స్నేహితులు, తిమ్మప్ప క్యాటరింగ్ కార్మికుడిగా, సాయిరాఘవ ఆటో డ్రైవర్‌గా పని చేస్తున్నారు. జల్సాల కోసం రైళ్లలో సెల్‌ఫోన్ దొంగతనాలకు పాల్పడుతున్నారు. బుధవారం కాచిగూడ రైల్వే స్టేషన్ సమీపంలో అనుమానాస్పదంగా తిరుగుతుండగా పోలీసులు అదుపులోకి తీసుకుని విచారించగా సెల్‌ఫోన్లు దొంగతనాలు చేస్తున్నట్లు ఒప్పుకున్నారు. ఇద్దరిని రైల్వే కోర్టులో హాజరు పరచగా జడ్జి 14 రోజుల రిమాండ్ విధించడంతో చంచల్ గూడ జైలుకు తరలించినట్లు తెలిపారు. ఈ సమావేశంలో ఆర్‌పీఎఫ్ ఎస్ఐ మనోజ్‌కుమార్ రెడ్డి, రైల్వే హెడ్ కానిస్టేబుల్ ప్రసాదరావు, ఎం.ప్రభాకర్, ఎస్.వనపాల్ పాల్గొన్నారు.

లోక కల్యాణం కోసమే ఖగోళ యాత్ర


సంకల్ప దీక్ష తీసుకున్న అర్చకులు

కాచిగూడ: లోక కల్యాణం కోసమే ఖగోళ యాత్ర చేపడుతున్నట్లు అర్చకులు పద్మనాభాచార్యులు తెలిపారు. భద్రాద్రి శ్రీరామా టెంపుల్ ఆఫ్ యూఎస్ఏ ఆధ్వర్యంలో అమెరికాలోని జార్జియా రాష్ట్రం అట్లాంటా సిటిలో భద్రాద్రి సీతారాముల ఆలయం నిర్మించేందుకు సంకల్పం చేసినట్లు ఆయన పేర్కొన్నారు. బుధవారం త్రిదండి శ్రీమన్నారాయణ చినజీయర్ స్వామి దివ్య సాకేతంలో 10 మంది అర్చక స్వాములు ఖగోళ యాత్ర సంకల్ప దీక్ష ప్రారంభమైంది. ఖగోళ యాత్రలో భాగంగా ఈనెల 16వ తేదీన అయోధ్యలో హోమం, 17వ తేదీన సీతారామచంద్రుల శఋుంతి కల్యాణం, అదే రోజు శోభాయాత్ర ఉంటుందన్నారు. సంకల్ప దీక్ష అర్చక బృందం తూర్పున ఉన్న కాంబోడియాకి చేరుకుని అక్కడ నుంచి ఆస్ట్రేలియా, సౌతాఫ్రికా, అర్జెంటినా, అమెరికాలోని కాలిఫోర్నియా, అలాస్కా, జపాన్, ఐస్లాండ్ తదితర దేశాలకు ఆకాశమార్గంలో ప్రయాణించడం జరుగుతుందన్నారు. వెళ్లిన ప్రతి దిక్కులోనూ నక్షత్ర శాంతులు, హోమం, శాంతి కల్యాణం నిర్వహిస్తామన్నారు. భారత దేశాన్ని కేంద్రంగా చేసుకొని 8 దిక్కులలోని వివిధ దేశాలను సీతారామాంజనేయ స్వామి విగ్రహాలతో సెప్టెంబర్ 17న భద్రాద్రి రామాలయానికి చేరుకుని శాంతి కల్యాణం నిర్వహించి యాత్రను ముగిస్తామన్నారు.ఈ కార్యక్రమంలో సరిపల్లి రావు, పద్మ, రామాయణం పద్మ, శైలజ, అరుణ, కృష్ణ కుమారి పాల్గొన్నారు.